కెటిఆర్ అభినందనలు

పారిస్‌లో జరుగుతున్న పారాలింపిక్స్‌లో మహిళల పది మీటర్ల ఎయిర్ రైఫిల్‌లో స్వర్ణం గెలిచిన అవనికి, కాంస్య సాధించిన మోనాకు బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ట్వీట్ చేశారు. పారా అథ్లెట్లు అద్భుతమైన ప్రతిభతో భారతీయ క్రీడారంగం సత్తా చాటుతున్నారని ఇది భారతీయులందరికీ గర్వకారణమైన రోజని తెలిపారు.

మిత్తీలు కట్టలేకపోతున్నాం

- పెండింగ్‌బిల్లులను విడుదల చేయాలి
- గాంధీ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేసిన సర్పంచ్ జెఎసి నేతలు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గత పదేండ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న బిల్లులను విడుదల చేయాలని తెలంగాణ సర్పంచ్‌ల సంఘం జెఎసి అధ్యక్షులు సర్వి యాదయ్యగౌడ్, ఉపాధ్యక్షులు గుంటి మధుసూదన్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై తమ సంఘం ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ ఆవరణలో గల మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు. 2019 నుంచి 2024 వరకు గ్రామాల్లో వైకుంఠ ద్వామాలు, డంపింగ్ యార్డ్‌కు చెత్త తరలించేందుకు ట్రాక్టర్ల కొనుగోలు, రైతు వేదికలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం, సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ చేపట్టడం తదితర అనేక కార్యక్రమాలను సర్పంచులు అప్పులు చేసి మరీ పూర్తి చేశారని తెలిపారు.. వారి పదవి కాలమైపోయి ఎనిమిదినెల్లు కావొస్తున్నదని, తెచ్చిన అప్పులకు మిత్తీలు కట్టలేక కొందరు సర్పంచ్‌లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో పెండింగ్ బిల్లులను విడుదల చేసి సర్పంచ్‌ల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. తొమ్మిదినెల్లు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులపై స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసమే డబ్బులు వడ్డీలకు తెచ్చి గ్రామాభివృద్ధికి పాటుపడ్డామని తెలిపారు. పెండింగ్ బిల్లులు విడుదల చేసిన తర్వాతనే గ్రామ పంచాయతీల ఎన్నికలు నిర్వహించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

ఫార్చునర్ కారు బీభత్సం



వాహనాలను ఢీకొని పల్టీకొట్టిన కారు

హైదరాబాద్ బ్యూరో : బంజారాహిల్స్ ప్రధాన రహదారిపై శనివారం ఫార్చునర్ కారు బీభత్సం సృష్టించింది. వివరాల్లోకెళ్తే.. బన్సిలాల్ పేటకు చెందిన కుటుంబ సభ్యులు ఫార్చునర్ కారులో హైటెక్ సిటీ వైపు నుంచి పంజాగుట్ట వైపుకు వెళుతున్నారు. ఆ సమయంలో ఎండి అబ్బాస్ డ్రైవింగ్ చేస్తున్నాడు. అతివేగంగా ఉన్న వాహనం బంజారాహిల్స్ రోడ్ నెంబర్-2లోని లుంబిని మాల్ వద్ద అదుపు తప్పి పల్టీలు కొడుతూ అక్కడే పార్కింగ్ చేసి ఉన్న ఆటో, కారు, ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టడంతో అవి ధ్వంసమయ్యాయి. అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. కారులో ఉన్న వారికి స్వల్ప గాయాలయ్యాయి. బంజారాహిల్స్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పర్యాటకానికి జానపదాన్ని జోడిస్తాం : జూపల్లి కృష్ణారావు

ప్రజాశక్తి - కల్చరల్

మారుతున్న కాలంలో యువత వారి వారి పనుల ఒత్తిడి మాత్రమే కాకుండా కంప్యూటర్ స్మార్ట్ ఫోన్లతో కాలం గడుపుతున్న సమయంలో కళలకు ఆదరణ తగ్గిందని రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జానపద కళా ప్రదర్శనలు పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటకరంగంలోకళాకారుల ప్రతిభ ఉపయోగించుకొనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని అయన చెప్పారు. రవీంద్ర భారతి ప్రధాన వేదికపై భాషా సాంస్కృతికశాఖ సారిపల్లి కొండలరావు ఫౌండేషన్ యువ కళావాహిని రాష్ట్ర జానపద కళా కారులు సంఘం నిర్వహణలో ప్రపంచ జానపద దినోత్సవం జరిగింది. కోలాటాలు, ఒగ్గు కథ, తప్పేటగుళ్ళు, లంబాడా నృత్యాలు, డోలు, సన్నాయి, వాద్యాలు తదితర కళా ప్రక్రియల ప్రదర్శనతో రవీంద్ర భారతి సందడి గా మారింది. సభా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం కళలకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి తెలంగాణ జానపద కళా ప్రక్రియల పునరుద్ధరణ కోసం నిబద్ధతతో ఉన్నారని చెప్పారు.

ఎడ్‌సెట్‌లో 9,817 మందికి సీట్లు

రాష్ట్రంలో బీఎడ్ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎడ్‌సెట్ మొదటి విడత కౌన్సెలింగ్ ప్రక్రియలో భాగంగా శనివారం సీట్లు కేటాయించారు. ఈ మేరకు ఎడ్‌సెట్ ప్రవేశాల కన్వీనర్ పి రమేష్‌బాబు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో 16,841 మంది వెబ్‌ఆప్షన్లను నమోదు చేశారని తెలిపారు.

శ్రీశైలం ప్రాజెక్టు 10 గేట్లు ఎత్తివేత

హైదరాబాద్ బ్యూరో : ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌ల నుంచి భారీగా వరద దిగువకు వస్తోంది. దీంతో జూరాల 45 గేట్లను ఎత్తగా.. కృష్ణమ్మ పరుగులు తీస్తూ శ్రీశైలం జలాశయంలోకి చేరుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు కూడా నిండటంతో 10 గేట్లను 10 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇన్‌ఫ్లో 3,24,525 క్యూసెక్కుల నీరు, ఔట్ ఫ్లో 3,49,152 క్యూసెక్కులుగా ఉందన్నారు. పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులకు చేరింది. కుడి, ఎడుమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోందని అధికారులు తెలిపారు.

మహారాజ శ్రీ కర్నూలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం. 569/2022

హరిజన.సూరిబాబు ... వాది
-వర్సెస్-
రోగల్ల.చెన్నకేశవరెడ్డి మరియు ఇతరులు ... ప్రతివాదులు

3,4 ప్రతివాదులకు దావా సమన్లు

(డి.3) అక్షయ్ యస్.షా తండ్రి సుధీర్ డి.షా, ప్రస్తుత నివాసం.ఇంటి.నెం.4-3-345, బ్యాంకువీధి, కోఠి,హైదరాబాద్,తెలంగాణ.
(డి.4) యస్.సత్యానారాయణ తండ్రి మల్లికార్జునరావు, ప్రస్తుత నివాసం.ఇంటి.నెం.4-3-258/ఎ/సి/3, మూడవ అంతస్తు,ప్లాటు నెం.3, బ్యాంకువీధి, కోఠి,హైదరాబాద్, తెలంగాణ.

పై నంబరు దావాలో వాది, ప్రతివాదులపైన దావా షెడ్యూలు ఆస్తిలో ప్రవేశించకుండా వాదుల హక్కుకు భంగం కలిగించకుండా తాత్కలిక ఇంజక్షన్ ఇప్పించమని,అలాగే కోర్టులో దావా పరిష్కరం జరిగే వరకు దౌర్జన్యాంగా అన్యాక్రాంతం చేయకూడదని కోరుతూ దావా దాఖాలు చేసినారు. పై కోర్టు నుండి పలుమార్లు సమన్లు పంపినను మీకు చేరనందున కోర్టువారు ఈపత్రిక ద్వారా సమన్లు తెలుపమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. ఇందులో 3,4 ప్రతివాదులు అయిన మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 17-9-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల సదరు దావా మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

షెడ్యూలు :- కర్నూలు జిల్లా కల్లూరు సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, కల్లూరు మండలం, యాపర్లపాడు గ్రామంలోని ఆస్తి వివరం.
సర్వే.నెం.248.మొత్తం విస్తీర్ణం 1.61సెంట్లు.

సరిహద్దులు :
తూర్పు : వంక పడమర : రస్తా
ఉత్తరం : క్రిష్ణమ్మ భూమి దక్షిణం : సుంకన్న భూమి

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా : 17-9-2024

యం.సంజీవరెడ్డి,
కె.ప్రేమ్‌కుమార్,
వాది పరం అడ్వకేట్లు, కర్నూలు.

మహారాజ శ్రీ కర్నూలు మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఐ.ఎ.నెం.185/2022 ఇన్ ఓ.యస్.నెం.569/2022

IDBI BANK — ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
డి.నెం.46-22-11, క్రి సూరి రెడ్డి ప్లాజా, దానవాయిపేట పార్క్ రోడ్డు, రాజమహేంద్రవరం-533103, వెబ్‌సైట్: www.idbibank.in
CIN: L65190MH2004GOI148838

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు రూల్ 9(1) ప్రకారం జారీచేసిన విక్రయ నోటీసు

టు,
ఋణగ్రహీతలు & హామీదారుల చిరునామా:
1) శ్రీ ప్రసాద్ చలసాని, తండ్రి: ధర్మారావు, డి.నెం.3-103/1, రామాలయం స్ట్రీట్, గుమ్ములూరు ...

... మహేశ్వరరావు & శ్రీ కనుమూరి కాశీరాజు (తనఖాదారులు) గారి పేరున కలదు.

ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, (ఐడిబిఐ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం) క్రింద, చట్టం యొక్క సెక్షన్ 13(12) ప్రకారం, 13(2) కింద డిమాండ్ నోటీస్ జారీ చేయబడినది మరియు సెక్షన్ 13(2) చట్టం ప్రకారం రూల్ 3, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 (నియమాలు) ప్రకారం 07.06.2024న, మీకు 04.06.2024 వరకు ఉన్న ఋణాల బకాయిలకు సంబంధించి క్రింద పేర్కొన్న రుణ ఖాతాలపై ఉన్న వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి రూ.24,44,73,662/- (అక్షరాల ఇరవై నాలుగు కోట్ల నలభై నాలుగు లక్షల డెబ్బై మూడు వేల ఆరు వందల అరవై రెండు రూపాయలు మాత్రమే) చెల్లించవలసినదిగా, ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల్లో చెల్లించమని మీకు నోటీసు ఇచ్చింది.

క్ర.సం.	ఋణగ్రహీత పేరు (శ్రీ/శ్రీమతి)	13(2) సెక్షన్ కింద నోటీసులో డిమాండ్ చేయబడిన మొత్తం (రూ.లలో)
1	ప్రసాద్ చలసాని	4,88,92,555/-
2	వెంకట అప్పారావు అడబాల	4,88,87,984/-
3	త్రిమూర్తుల అణ్యం	4,88,97,709/-
4	వెంకట నాగేశ్వరరావు చినమిల్లి	4,89,08,760/-
5	పోలిశెట్టి ఉమా మహేశ్వరరావు	4,88,86,634/-
	మొత్తం	24,44,73,662/-

దానిపై మీరు సూచించిన మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, సెక్షన్ 13(4) ప్రకారం మరియు రూల్స్ 8(1) ప్రకారం, అధీకృత అధికారి ఆగష్టు 28, 2024న ఈ క్రింది తెలిపిన స్థిరాస్తులను స్వాధీనం చేసికొనియున్నారు. రూల్ 8(1) మరియు రూల్ 8(2) అనుసరించి 2024 ఆగష్టు 28న స్వాధీనం నోటీసు జారీ చేయబడింది మరియు అదే విషయాన్ని ఆగష్టు 29, 2024న తెలుగు దినపత్రిక ప్రజాశక్తి మరియు ఆంగ్ల దినపత్రిక ది హాన్స్ ఇండియాలో ప్రచురించియున్నారు. అయినప్పటికినీ, మీరు సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనం పొందిన తరువాత కూడా డిమాండ్ చేసిన మొత్తాన్ని చెల్లించడంలో విపలమయ్యారు. ఇది సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకాన్ని అవసరం చేసింది. కావున, రూల్ 8(6) మరియు రూల్ 9(1) ప్రకారం, ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులు గడిచిన తరువాత, పైన పేర్కొన్న స్థిరాస్తిని రూల్ 8(5) మరియు రూల్ 6(1) ప్రకారం) ఉన్న ఏదైనా విధానాన్ని ...

ప్రదేశం: రాజమండ్రి, తేదీ: 31.08.2024 సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లి.

IDBI BANK — ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
డి.నెం.46-22-11, క్రి సూరి రెడ్డి ప్లాజా, దానవాయిపేట పార్క్ రోడ్డు, రాజమహేంద్రవరం-533103, వెబ్‌సైట్: www.idbibank.in
CIN: L65190MH2004GOI148838

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు రూల్ 9(1) ప్రకారం జారీచేసిన విక్రయ నోటీసు

టు,
ఋణగ్రహీతలు & హామీదారుల చిరునామా: ...

... పోచంపల్లి, ఐడియా సిటీలో ఉన్న శ్రీ పేపేటి వడ్డికాసులు (తనఖాదారు) గారి పేరున కలదు.

ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, (ఐడిబిఐ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం) క్రింద, చట్టం యొక్క సెక్షన్ 13(12) ప్రకారం, 13(2) కింద డిమాండ్ నోటీస్ జారీ చేయబడినది మరియు సెక్షన్ 13(2) చట్టం ప్రకారం రూల్ 3, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 (నియమాలు) ప్రకారం 07.06.2024న, మీకు 04.06.2024 వరకు ఉన్న ఋణాల బకాయిలకు సంబంధించి క్రింద పేర్కొన్న రుణ ఖాతాలపై ఉన్న వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి రూ.32,99,75,214/- (అక్షరాల ముప్పై రెండు కోట్ల తొంభై తొమ్మిది లక్షల డెబ్బై ఐదు వేల రెండు వందల పద్నాలుగు రూపాయలు మాత్రమే) చెల్లించవలసినదిగా, ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల్లో చెల్లించమని మీకు నోటీసు ఇచ్చింది.

క్ర.సం.	ఋణగ్రహీత పేరు (శ్రీ/శ్రీమతి)	13(2) సెక్షన్ కింద నోటీసులో డిమాండ్ చేయబడిన మొత్తం (రూ.లలో)
1	యేసు కొప్పర్తి	3,26,43,675/-
2	సుబ్రహ్మణ్యం సాన	3,26,43,675/-
3	రామకృష్ణ చల్లా	3,26,43,675/-
4	కృష్ణాచారి కంటి	3,31,41,312/-
5	గోపీకృష్ణ దత్తాడ	3,32,91,905/-
6	విలియం క్యారీ కటికికటల	3,32,94,013/-
7	శివకుమార్ సాన	3,32,63,703/-
8	నరేష్ దేవిరెడ్డి	3,33,07,542/-
9	కోటేశ్వరరావు గంటేడ	3,21,36,557/-
10	చంద్ర కుమారి తోకల	3,36,09,157/-
	మొత్తం	32,99,75,214/-

దానిపై మీరు సూచించిన మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, సెక్షన్ 13(4) ప్రకారం మరియు రూల్స్ 8(1) ప్రకారం, అధీకృత అధికారి ఆగష్టు 28, 2024న ఈ క్రింది తెలిపిన స్థిరాస్తులను స్వాధీనం చేసికొనియున్నారు.

ప్రదేశం: రాజమండ్రి, తేదీ: 31.08.2024 సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లి.

IDBI BANK — ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
డి.నెం.46-22-11, క్రి సూరి రెడ్డి ప్లాజా, దానవాయిపేట పార్క్ రోడ్డు, రాజమహేంద్రవరం-533103, వెబ్‌సైట్: www.idbibank.in
CIN: L65190MH2004GOI148838

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు రూల్ 9(1) ప్రకారం జారీచేసిన విక్రయ నోటీసు

టు,
ఋణగ్రహీతలు & హామీదారుల చిరునామా:
1) శ్రీ తిరుమల నాగేశ్వరరావు, ...

... ఐడియా సిటీలో ఉన్న శ్రీ వేటుకూరి సురేష్ రాజు (తనఖాదారు) & వేదాత్రేయ నిలయం, ఐనవోలు గ్రామం, తెలంగాణలో ఉన్న శ్రీ మోక దానయ్య (తనఖాదారు) గారి పేరున కలదు.

ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, (ఐడిబిఐ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం) క్రింద, చట్టం యొక్క సెక్షన్ 13(12) ప్రకారం, 13(2) కింద డిమాండ్ నోటీస్ జారీ చేయబడినది మరియు సెక్షన్ 13(2) చట్టం ప్రకారం రూల్ 3, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 (నియమాలు) ప్రకారం 07.06.2024న, మీకు 04.06.2024 వరకు ఉన్న ఋణాల బకాయిలకు సంబంధించి క్రింద పేర్కొన్న రుణ ఖాతాలపై ఉన్న వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి రూ.40,78,58,115/- (అక్షరాల నలభై కోట్ల డెబ్బై ఎనిమిది లక్షల యాభై ఎనిమిది వేల నూట పదిహేను రూపాయలు మాత్రమే) చెల్లించవలసినదిగా, ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల్లో చెల్లించమని మీకు నోటీసు ఇచ్చింది.

క్ర.సం.	ఋణగ్రహీత పేరు (శ్రీ/శ్రీమతి)	13(2) సెక్షన్ కింద నోటీసులో డిమాండ్ చేయబడిన మొత్తం (రూ.లలో)
1	తిరుమల నాగేశ్వరరావు	58,45,741/-
2	మెట్ల శంకర్	4,03,69,692/-
3	వెంకటేశ్వరరావు బండిరెడ్డి	3,97,03,517/-
4	వరిగంటి వీర రాజు	4,02,94,268/-
5	సత్తిపండు బండ్రెడ్డి	4,02,94,268/-
6	పోలేశ్వరరావు వరిగంటి	4,02,48,402/-
7	నాగరాజు బర్లనాగి	4,02,85,161/-
8	కె గోపి	3,96,75,838/-
9	గంజాల వెంకటేశ్వరరావు	4,02,73,910/-
10	ప్రమోద్ దాస్	4,06,14,740/-
11	సత్యనారాయణ డి	4,02,52,578/-
	మొత్తం	40,78,58,115/-

దానిపై మీరు సూచించిన మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, సెక్షన్ 13(4) ప్రకారం మరియు రూల్స్ 8(1) ప్రకారం, అధీకృత అధికారి ఆగష్టు 28, 2024న ఈ క్రింది తెలిపిన స్థిరాస్తులను స్వాధీనం చేసికొనియున్నారు.

ప్రదేశం: రాజమండ్రి, తేదీ: 31.08.2024 సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లి.

IDBI BANK — ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
డి.నెం.46-22-11, క్రి సూరి రెడ్డి ప్లాజా, దానవాయిపేట పార్క్ రోడ్డు, రాజమహేంద్రవరం-533103, వెబ్‌సైట్: www.idbibank.in
CIN: L65190MH2004GOI148838

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు రూల్ 9(1) ప్రకారం జారీచేసిన విక్రయ నోటీసు

టు,
ఋణగ్రహీతలు & హామీదారుల చిరునామా: ...

స్థిరాస్తుల విక్రయానికి సంబంధించిన నోటీసు తెలంగాణ రాష్ట్రం, మెదక్ జిల్లా, పఠాన్‌చెరు మండలం, ఐనవోలు గ్రామం, వేదత్రాయ నిలయం లో ఉన్న శ్రీ జనపాముల వెంకట సుబ్బారావు (తనఖాదారు) గారి పేరున కలదు.

ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, (ఐడిబిఐ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం) క్రింద, చట్టం యొక్క సెక్షన్ 13(12) ప్రకారం, 13(2) కింద డిమాండ్ నోటీస్ జారీ చేయబడినది మరియు సెక్షన్ 13(2) చట్టం ప్రకారం రూల్ 3, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 (నియమాలు) ప్రకారం 07.06.2024న, మీకు 04.06.2024 వరకు ఉన్న ఋణాల బకాయిలకు సంబంధించి క్రింద పేర్కొన్న రుణ ఖాతాలపై ఉన్న వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి రూ.20,56,11,120/- (అక్షరాల ఇరవై కోట్ల యాభై ఆరు లక్షల పదకొండు వేల నూట ఇరవై రూపాయలు మాత్రమే) చెల్లించవలసినదిగా, ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల్లో చెల్లించమని మీకు నోటీసు ఇచ్చింది.

క్ర.సం.	ఋణగ్రహీత పేరు (శ్రీ/శ్రీమతి)	13(2) సెక్షన్ కింద నోటీసులో డిమాండ్ చేయబడిన మొత్తం (రూ.లలో)
1	గణపతి చేబ్రోలు	5,14,32,268/-
2	బిట్టు దత్తా	5,13,69,040/-
3	గండ్ల మణి ప్రకాష్	5,14,32,268/-
4	జనపాముల వెంకట సుబ్బారావు	5,13,77,544/-
	మొత్తం	20,56,11,120/-

దానిపై మీరు సూచించిన మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, సెక్షన్ 13(4) ప్రకారం మరియు రూల్స్ 8(1) ప్రకారం, అధీకృత అధికారి ఆగష్టు 28, 2024న ఈ క్రింది తెలిపిన స్థిరాస్తులను స్వాధీనం చేసికొనియున్నారు.

ప్రదేశం: రాజమండ్రి, తేదీ: 31.08.2024 సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లి.

IDBI BANK — ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్
డి.నెం.46-22-11, క్రి సూరి రెడ్డి ప్లాజా, దానవాయిపేట పార్క్ రోడ్డు, రాజమహేంద్రవరం-533103, వెబ్‌సైట్: www.idbibank.in
CIN: L65190MH2004GOI148838

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు రూల్ 9(1) ప్రకారం జారీచేసిన విక్రయ నోటీసు

టు,
ఋణగ్రహీతలు & హామీదారుల చిరునామా: ...

... రాఘవులు (తనఖాదారులు) గారి పేరున కలదు.

ఐడిబిఐ బ్యాంక్ లిమిటెడ్, (ఐడిబిఐ బ్యాంక్) యొక్క అధీకృత అధికారి, సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 (చట్టం) క్రింద, చట్టం యొక్క సెక్షన్ 13(12) ప్రకారం, 13(2) కింద డిమాండ్ నోటీస్ జారీ చేయబడినది మరియు సెక్షన్ 13(2) చట్టం ప్రకారం రూల్ 3, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 (నియమాలు) ప్రకారం 07.06.2024న, మీకు 04.06.2024 వరకు ఉన్న ఋణాల బకాయిలకు సంబంధించి క్రింద పేర్కొన్న రుణ ఖాతాలపై ఉన్న వడ్డీ, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి రూ.1,54,52,48,043/- (అక్షరాల నూట యాభై నాలుగు కోట్ల యాభై రెండు లక్షల నలభై ఎనిమిది వేల నలభై మూడు రూపాయలు మాత్రమే) చెల్లించవలసినదిగా, ఈ నోటీసు తేదీ నుండి 60 రోజుల్లో చెల్లించమని మీకు నోటీసు ఇచ్చింది.

క్ర.సం.	ఋణగ్రహీత పేరు (శ్రీ/శ్రీమతి)	13(2) సెక్షన్ కింద నోటీసులో డిమాండ్ చేయబడిన మొత్తం (రూ.లలో)
1	కందెల్ల వెంకటేశులు	15,32,17,561/-
2	కుంచె శ్రీనివాస రావు	15,32,89,715/-
3	సిర్రా నాగేంద్ర ప్రసాద్	15,32,82,036/-
4	బొక్కా తాతారావు	15,96,23,265/-
5	పైడి రాంబాబు	15,33,25,591/-
6	కృష్ణ వీర రాఘవులు కాసా	15,32,17,573/-
7	మసేను రావు కేత	15,32,94,612/-
8	పైడా వెంకటేశ్వరరావు కుంచె	15,63,81,425/-
9	శ్రీనివాసరావు పెచ్చెట్టి	15,32,63,058/-
10	వెంకటేశ్వరరావు కాపవరపు	15,63,53,207/-
	మొత్తం	1,54,52,48,043/-

దానిపై మీరు సూచించిన మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనందున, సెక్షన్ 13(4) ప్రకారం మరియు రూల్స్ 8(1) ప్రకారం, అధీకృత అధికారి ఆగష్టు 28, 2024న ఈ క్రింది తెలిపిన స్థిరాస్తులను స్వాధీనం చేసికొనియున్నారు. రూల్ 8(1) మరియు రూల్ 8(2) అనుసరించి 2024 ఆగష్టు 28న స్వాధీనం నోటీసు జారీ చేయబడింది మరియు అదే విషయాన్ని ఆగష్టు 29, 2024న తెలుగు దినపత్రిక ప్రజాశక్తి మరియు ఆంగ్ల దినపత్రిక ది హాన్స్ ఇండియాలో ప్రచురించియున్నారు. అయినప్పటికినీ, మీరు సెక్యూర్డ్ ఆస్తుల స్వాధీనం పొందిన తరువాత కూడా డిమాండ్ చేసిన మొత్తాన్ని చెల్లించడంలో విపలమయ్యారు. ఇది సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకాన్ని అవసరం చేసింది.
కావున, రూల్ 8(6) మరియు రూల్ 9(1) ప్రకారం, ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులు గడిచిన ...

ప్రదేశం: రాజమండ్రి, తేదీ: 31.08.2024 సం/- అధీకృత అధికారి, ఐడిబిఐ బ్యాంక్ లి.

'శిఖం'.. ఖతం



- రాష్ట్ర వ్యాప్తంగా 31 వేల ఎకరాల చెరువు శిఖాలు కబ్జా
- ఇరిగేషన్, రెవెన్యూ శాఖల సంయుక్త సర్వే చేస్తేనే ఫలితాలు
- విచ్చలవిడి ఆక్రమణలు.. అడ్డగోలు ఎన్ఒసిలు
- ధరణి నిషేధిత జాబితాలో చోటు చేసుకోని ఆక్రమిత భూములు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నీటి పారుదలశాఖ సేకరించిన సమాచారం ప్రకారం రాష్ట్రంలో చెరువుల భూములు పెద్ద ఎత్తున కబ్జాకు గురవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 31వేల ఎకరాల పట్టా భూమి.. చెరువు శిఖం, ఎఫ్‌టిఎల్ పరిధిలో ఉందని ప్రాథమిక అంచనా. రెవెన్యూ, నీటిపారుదల శాఖలు సంయుక్త సర్వేలు నిర్వహిస్తే ఇంకా పెద్ద ఎత్తున ఆక్రమణలు బయటకు వచ్చే అవకాశం ఉంది. హైదరాబాద్‌లో 'హైడ్రా' ఆపరేషన్ మొదలయ్యాక చెరువు శిఖాలు, ఫుల్ ట్యాంక్ లెవల్ (ఎఫ్‌టిఎల్), బఫర్ జోన్‌లపై పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. కబ్జా చెర నుంచి చెరువులు బయటపడాలంటే హైడ్రా తరహా కార్యాచరణ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టాలనే డిమాండ్ పెద్ద ఎత్తున వినిపిస్తోంది.

ఇరిగేషన్ రిపోర్టుల్లో ఆక్రమణలు అంతంతే..!

హైదరాబాద్‌లో హైడ్రా కదలికలు తీవ్రరూపం దాల్చిన నాటి నుంచి జిల్లాల్లో.. ముఖ్యంగా జిల్లా కేంద్రాల్లో చెరువుల ఆక్రమణలపై చర్చ సాగుతోంది. ఈ నేపథ్యంలో నీటిపారుదల శాఖ కూడా ఎప్పటికప్పుడు నివేదికలను పై అధికారులకు పంపుతోంది. కానీ ఆ నివేదికల్లో ఆక్రమణలు అంతంత మాత్రంగానే పేర్కొంటోంది. ఏ చెరువుకు ఏ సర్వే నంబర్లలో ఎంతెంత భూమి ఉంది.. వాటి వాస్తవ విస్తీర్ణం ఎంత? అనే అంశాన్ని ఇరిగేషన్ అధికారులు వెల్లడిస్తున్నా...అవి ఎంతమేరకు ఆక్రమణలకు గురయ్యాయని ప్రశ్నిస్తే సరైన సమాధానం ఉండటం లేదు. దాన్ని నిర్ధారణ చేయాల్సింది రెవెన్యూ అధికారులు మాట దాటవేస్తున్నారు. ఉదాహరణకు ఖమ్మం ఇరిగేషన్ డివిజన్ నంబర్ -2 పరిధిలో 14 చెరువులు ఉండగా వీటిలో మూడు చెరువుల్లోనే ఆక్రమణలున్నాయని పేర్కొనడం ఆశ్చర్యం గొల్పుతోంది. వీటిలో లకారం చెరువును ప్రభుత్వమే ట్యాంక్‌బండ్ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసిందని నివేదికలో ఉంది. మొత్తం 326.66 ఎకరాల విస్తీర్ణం ఉన్న ఈ చెరువు ఆయకట్టు 126 ఎకరాలని పేర్కొంది. పట్టణీకరణ ప్రభావంతో దీని ఆయకట్టు ఇళ్లు, ఇళ్లస్థలాలుగా మార్పిడి చెందిందని పేర్కొంది.

కానీ బడాబాబులు ఈ చెరువు భూములను వందల ఎకరాల్లో ఆక్రమించిన విషయాన్ని మాత్రం స్పష్టం చేయలేదు. ఖానాపురం ఊరచెరువు సర్వేనంబర్ 13కు ఆనుకొని ప్రయివేటు పట్టా భూములున్నాయి. బల్లేపల్లి రెవెన్యూ సర్వే నెం.202 ఊరచెరువులోని ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్‌లో ఉన్న భూమికి నీటి పారుదల శాఖ నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోకుండా కన్వర్షన్, భవన నిర్మాణ అనుమతులు జారీ అయ్యాయి. వెలుగుమట్ల రెవెన్యూలోని పెద్దచెరువు సర్వే నెం.565లో ఓ రెండు ఎకరాల భూమిని ఓ జర్నలిస్టు ఆక్రమించారు. ఆ స్థలంలో బోరు కూడా వేశారు. వెలుగుమట్ల రెవెన్యూలో భద్రాచలానికి చెందిన ఓ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, మరో ఐదుగురు ఆక్రమించిన విషయాన్ని రిపోర్టులో చూపారు. కానీ బల్లేపల్లి రాయని చెరువు, ధంసలాపురం పెద్దచెరువు, మల్లెమడుగు ఊర చెరువులో ఆక్రమణలు లేనట్టు పేర్కొనటం ఆశ్చర్యం గొల్పుతోంది. కొన్ని చెరువుల ఆక్రమణ విషయంలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ విభాగం సహకారం తీసుకోవడం, పోలీసుల సహాయంతో కబ్జాలపై విచారణ సాగుతున్నా కొన్నింటి విషయంలో రిపోర్టులో స్పష్టత కొరవడిందనే ఆరోపణలు ఉన్నాయి.

విచ్చలవిడి ఆక్రమణలు.. అడ్డగోలు ఎన్ఒసిలు

చెరువు శిఖాలు విచ్చలవిడి ఆక్రమణలకు గురవుతున్నా చర్యలు లేకపోగా.. డబ్బులు తీసుకొని ఇరిగేషన్ డిపార్టుమెంట్ నుంచి నో ఆబ్జక్షన్ సర్టిఫికెట్లు (ఎన్ఒసి) ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. డిటిసిపి లే అవుట్లు వచ్చాక అడ్డగోలు ఎన్ఒసిలు కొంత మేర తగ్గినా.. ఇప్పటికీ కొందరు నీటిపారుదలశాఖ అధికారులకు ఇదో ప్రధాన ఆదాయ వనరుగా ఉందనే చర్చ సాగుతోంది. కొందరు నీటిపారుదలశాఖ ఇంజనీర్లు నిజాయితీగా వ్యవహరిస్తున్నా రాజకీయ, ఇతరత్రా ఒత్తిడులకు తలొగ్గి కబ్జా భూములకు సైతం ఎన్ఒసి ఇవ్వాల్సి వస్తోంది. కొన్నిచోట్ల ఇరిగేషన్ ఇంజనీర్ల సంతకాలు ఫోర్జరీ చేసి నకిలీ ఎన్ఒసిలు సృష్టిస్తున్న ఉదంతాలు ఉన్నాయి.

ఆక్రమిత భూములకూ పాస్‌పుస్తకాలు..

ఆక్రమిత భూములకూ పాస్‌పుస్తకాలు వస్తున్నాయి. దీనికి ఏక్ ఫసల్ పట్టా దోహదపడుతోంది. దీన్ని ఆధారం చేసుకొని పలుచోట్ల శిఖాలను ఖతం చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. రాష్ట్రంలో వివిధ రకాల నీటి వనరులు 46 వేల వరకు ఉండగా వాటిలో 43,412 చెరువులు, కుంటల కింద 21 లక్షల ఎకరాల ఆయకట్టు ఉంది. రైతులకు రుణసౌకర్యం కల్పించేందుకు ఏక్ ఫసల్ పట్టాలను రెవెన్యూశాఖ జారీ చేసింది. కొన్నిచోట్ల వీటిని కొందరు శాశ్వత పట్టాలుగా మలుచుకున్నారు. ఖమ్మం, నల్లగొండ, మహబూబ్‌నగర్, వరంగల్, రంగారెడ్డి జిల్లాల్లో ఏక్ ఫసల్ పట్టాలు కాస్త శాశ్వత పట్టాగా మారాయి.

హైదరాబాద్‌లో 25 చెరువుల దత్తత

హైదరాబాద్‌లో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటీ (సిఎస్ఆర్) కింద 25 చెరువులను అభివృద్ధి చేసే క్రమంలో బడా కంపెనీలకు గత ప్రభుత్వం దత్తత ఇచ్చింది. దానివల్ల చెరువుల అభివృద్ధి జరగలేదని తెలుస్తోంది. జీహెచ్ఎంసీకీ ఆదాయం లేదు. ఆ కంపెనీలు మాత్రం కోట్లకు పడగనెత్తాయని ప్రభుత్వం దృష్టికి వచ్చినట్టు తెలుస్తోంది.

ధరణి నిషేధిత జాబితాతోనే పరిష్కారం

శిఖం భూమికి పట్టా జారీ అయ్యాక ధరణి పోర్టల్‌లోనూ నమోదు చేస్తున్నారు. దీనివల్ల ఆ భూముల క్రయవిక్రయాలకు అవకాశం ఏర్పడుతోంది. చెరువులకు సంబంధించిన సర్వే నంబర్లు, ఉప సర్వే నంబర్లు నిషేధిత జాబితా (22ఎ)లో చేర్చడమే దీనికి పరిష్కారమని నిపుణులు సూచిస్తున్నారు. ఇరిగేషన్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ద్వారా ఆదేశాలు రావడంతో శిఖం భూముల వివరాలను తేల్చే పనిలో ఆ శాఖ ఇంజినీర్లు తలమునకలయ్యారు. కానీ రెవెన్యూశాఖ సహాయం ఉంటేనే కార్యాచరణ పూర్తవుతుందనే అభిప్రాయం వెలువడుతోంది.

కెజిబివి ఘటనపై సమగ్ర విచారణ

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పరిధిలోని పాలమాకుల గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కెజిబివి)లో సమస్యలపై ప్రశ్నిస్తే వేధిస్తున్నారనీ, కులం పేరుతో తిడుతున్నారని విద్యార్థులే రోడ్డెక్కి ఆందోళన చేసే పరిస్థితి రాష్ట్రంలో దాపురించిందని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ తెలిపింది. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాఠశాలల్లో పాఠాలు చెప్పి విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయులు వివక్షను పాటించడం దుర్మార్గపు చర్య అని విమర్శించారు. ఇలాంటి వాటిని ప్రభుత్వం ఉపేక్షించకూడదని కోరారు. విద్యార్థులకు బోర్ వాటర్ ఇచ్చి ఉపాధ్యాయులు ప్రత్యేకంగా మినరల్ వాటర్ తెచ్చుకోవడం, ప్రత్యేకంగా వంట చేయించుకోవడం సరైంది కాదని తెలిపారు. విద్యార్థులకు వడ్డించే అన్నంలో పురుగులు వస్తున్నాయనీ, నాణ్యమైన భోజనం పెట్టాలని అనేకసార్లు ఉపాధ్యాయులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని విమర్శించారు. పైగా ప్రశ్నిస్తున్నరనే కారణంగా విద్యార్థులను ఉపాధ్యాయులు వేధించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. సమస్యలు పరిష్కారం చేయాలని అడిగిన విద్యార్థులను కులం పేరుతో వేధించడం దుర్మార్గపు చర్య అని విమర్శించారు. కనీసం ఉన్నత అధికారుల నుంచి కూడా సరైన పర్యవేక్షణ లేదని తెలిపారు. రాష్ట్రంలో గురుకులాలు, కెజిబివిలు పూర్తిగా నిర్లక్ష్యానికి గురయ్యాయని పేర్కొన్నారు. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కారం చేయాలనీ, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

గురుకుల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలి

- ఎఐఎస్ఎఫ్ డిమాండ్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

రాష్ట్రంలో గురుకుల విద్యాసంస్థలు, సంక్షేమ హాస్టళ్లలో ఉండే విద్యార్థులు సమస్యలతో సతమతమవుతున్నారని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠరెడ్డి, ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ తెలిపారు. వారి సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. నాసిరకం, కల్తీ వస్తువులను ఉపయోగించడం, తాగునీరు కలుషితం కావడం వల్ల విద్యార్థులు అనారోగ్యాల పాలవుతున్నారని తెలిపారు. ఫుడ్‌పాయిజన్‌కు గురవుతున్నారని వివరించారు. అందుకు గల కారణాలను గుర్తించాలని కోరారు. గురుకుల, సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పందించి గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లపై సమీక్ష నిర్వహించాలనీ, సమస్యలు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

సెలెక్టివ్‌గా దాడులు చేస్తారా?

- హైడ్రాపై నిరంజన్‌రెడ్డి ఫైర్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

హైడ్రా పేరుతో సెలెక్టెడ్ దాడులు చేస్తారా? అంటూ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి హైడ్రాను ప్రశ్నించారు. పాలమూరులో పేదల ఇండ్లు కూల్చివేతలను ఆయన శనివారం ఒక ప్రకటనలో ఖండించారు. అక్రమ నిర్మాణాలన్నీ కూల్చుతామంటూ పైకి చెబుతున్నా...దాని చర్యలు మాత్రం అనుమానాస్పదంగా ఉన్నాయని పేర్కొన్నారు. హైడ్రా కార్యాలయమే అలుగులో ఉందంటూ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ చెప్పారనీ, నెక్లెస్ రోడ్, ఎన్టీఆర్ పార్క్ ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మించారని తెలిపారు. ఎలాంటి విచక్షణ లేకుండా తీసుకుంటున్న ప్రభుత్వ చర్యల మూలంగా ప్రజలు బాధితులౌతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

హైడ్రా తెచ్చిందే నా కోసం..!

- నాకు వంద బిల్డింగ్‌లున్నాయి..
- ఒక్కటి పోతే వచ్చే నష్టమేమీ లేదు : మల్లారెడ్డి



ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

గ్రేటర్ హైదరాబాద్‌లో అక్రమ నిర్మాణాలపై ఉక్కుపాదం మోపుతున్న హైడ్రాను తాను, తన అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోసమే తెచ్చారని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఆయన అక్కడే ఉన్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్‌తో మాట్లాడారు. "జంగన్న (వజ్రేష్ యాదవ్) హైడ్రా పేరుతో పేదలపై ప్రభుత్వం ప్రతాపం చూపుతున్నది.. జెర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పేదలకు అన్యాయం జరగకుండా చూడవే అన్న" అని అన్నారు. దానికి ప్రతిగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ.. "హైడ్రా ఎవరినీ కావాలని ఇబ్బంది పెట్టదు.. ఆక్రమణదారులు ఎంతటి వారైనా చర్యలు తీసుకుంటుంది.. అందులో ఎవరికీ మినహాయింపులు లేవు" అని చెప్పారు. మల్లారెడ్డి కలుగజేసుకుని "జంగన్న నాపై ఫిర్యాదులు చేశావ్ కదా.. అసలు హైడ్రా వచ్చిందే నా కోసం, నా అల్లుడు కోసం, పల్లా రాజేశ్వర్ రెడ్డి కోసం.. అయినా మాకు వంద బిల్డింగ్‌లు ఉన్నాయి.. అందులో ఒక్కటి పోతే నష్టమేమీ లేదు.. హైడ్రా మా పని చేస్తే.. హైడ్రా పని మేము చూసుకుంటాం.. తప్పులు దొరికే వరకు ఆగుతాం.. ఆ తర్వాత ప్రభుత్వంపై పోరాడుతాం.." అని అన్నారు.

నేడు రాష్ట్ర వ్యాప్తంగా పెన్షన్ విద్రోహ దినం

- గన్‌పార్క్ వద్ద, జిల్లా కేంద్రాల్లో నిరసనలు
- తెలంగాణ ఉద్యోగ జెఎసి

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) అమల్లోకి వచ్చిన సెప్టెంబర్ ఒకటిన పెన్షన్ విద్రోహ దినంగా పాటించనున్నట్టు తెలంగాణ ఉద్యోగ జెఎసి ప్రకటించింది. అందులో భాగంగా హైదరాబాద్‌లోని గన్‌పార్క్ అమరవీరుల స్థూపం వద్ద, జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలను నిర్వహించనున్నట్టు పిలుపునిచ్చింది. ఈ మేరకు తెలంగాణ ఉద్యోగ జెఎసి చైర్మన్, టిఎన్‌జిఒ అధ్యక్షులు మారం జగదీశ్వర్, సెక్రెటరీ జనరల్, టిజిఒ అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఒపిఎస్)ను పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 2004 సెప్టెంబర్ నుంచి ఎన్నో రకాల ఆందోళనలు, ఐక్య ఉద్యమాలు నిర్వహించామని తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉద్యోగుల ఆకాంక్షలకు విరుద్ధంగా ఏకీకృత పెన్షన్ పథకం (యుపిఎస్)ను తెచ్చిందని విమర్శించారు. దీంతో ఉద్యోగులంతా అసంతృప్తితో ఉన్నారని పేర్కొన్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యోగులు ఉద్యమాలకు సిద్ధమవుతున్నారనీ, అందులో భాగంగా తెలంగాణలో ఆదివారం నిరసనలు తెలియజేస్తున్నామని తెలిపారు. అన్ని జిల్లా కేంద్రాల్లో, హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద ఆదివారం ఉదయం 11 గంటలకు నిరసన కార్యక్రమం చేపడతామని పేర్కొన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, గెజిటెడ్ అధికారులు, కార్మికులు, పెన్షనర్లు పెద్దఎత్తున పాల్గొనాలనీ, ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

జనగణనలోనే కులగణన చేపట్టాలి

- ఎంసిపిఐ(యు) ప్రధాన కార్యదర్శి అశోక్ ఓంకార్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

దేశవ్యాప్తంగా ఈనెలలో చేపట్టబోయే జనగణనలోనే కులగణన కూడా చేపట్టాలని ఎంసిపిఐ(యు) అఖిల భారత ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్‌లో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదం, ఇజ్రాయెల్ సాగిస్తున్న దాడులను తీవ్రంగా ఖండించారు. బిజెపికి పార్లమెంటులో మెజార్టీ తగ్గినా మోడీ ప్రభుత్వం ప్రజావ్యతిరేక నిర్ణయాలను తీసుకుంటున్నదని విమర్శించారు. మహిళలపై దాడులు, లైంగిక దాడులకు వ్యతిరేకంగా పోరాటాలను ఉధృతం చేయాలని ఆయన కోరారు. ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహిస్తామనీ, ఈనెల 10న హైదరాబాద్‌లో రాష్ట్ర సదస్సును నిర్వహిస్తామని చెప్పారు. ఎన్ రెడ్డి హంసారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి, వనం సుధాకర్, వసుకుల మట్టయ్య, గోనె కుమారస్వామి, కుంభం సుకన్య, వడ్తియ తుకారాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఐఆర్ఎఫ్‌లో కెఎల్‌హెచ్ హైదరాబాద్ వర్సిటీకి 22వ ర్యాంకు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

నేషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఎన్ఐఆర్ఎఫ్)లో జాతీయ స్థాయిలో కెఎల్‌హెచ్ హైదరాబాద్ విశ్వవిద్యాలయ ప్రాంగణానికి 22వ ర్యాంకు లభించింది. ఈ మేరకు కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం ఉపకులపతి పార్థసారథి వర్మ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జాతీయ స్థాయిలో 22వ ర్యాంకు రావడం పట్ల ఆయన హర్షం ప్రకటించారు. హైదరాబాద్ ప్రాంగణం అత్యుత్తమ పనితీరును కనబరిచినందుకు ఈ ర్యాంకును కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. దేశంలోని విశ్వవిద్యాలయాలు, అకడమిక్ ఎక్సలెన్స్, ఇన్నోవేషన్ పట్ల తమ నిబద్ధతను పునరుద్ఘాటించాయని పేర్కొన్నారు. దేశంలోని విశ్వవిద్యాలయాలు, ఇంజినీరింగ్ కాలేజీలు, ఐఐటీలు, ఎన్ఐటీలు కలిపి 6,517 పోటీపడితే అందులో తమ వర్సిటీకి 22వ ర్యాంకు రావడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ విజయం కేఎల్ డీమ్డ్ విశ్వవిద్యాలయం సమగ్ర విద్యావిధానాన్ని స్పష్టం చేస్తున్నదని పేర్కొన్నారు. అజీజ్‌నగర్, బౌరంపేట, కొండాపూర్ ప్రాంగణాల్లో అత్యాధునిక కోర్సులను అందుబాటులోకి తెచ్చామని కేఎల్ హైదరాబాద్ ప్రాంగణం ప్రిన్సిపాల్ రామకృష్ణ, అడ్మిషన్ల డైరెక్టర్ కోటేశ్వరరావు తెలిపారు.



ఎస్‌బిఐ చైర్మన్‌కు శుభాకాంక్షలు

ప్రజాశక్తి - హైదరాబాద్

బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ)కి కొత్తగా నియమితులైన శ్రీనివాసులు శెట్టిని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ మర్యాదపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ముంబయిలోని ఎస్‌బిఐ కార్యాలయంలో శెట్టిని కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి, శాలువతో ఘనంగా తస్కరించారు. ఈ కార్యక్రమంలో వాసవి గ్రూప్ చైర్మన్ యెర్రం విజయ్ కుమార్, వాసవి గ్రూప్ డైరెక్టర్లు సాయి రాజేష్, కౌశిక్, వైష్ణవి సహా కెసి వెంకటేశ్వర్లు, గంధె సుధాకర్, చార్టెడ్ అకౌంట్ రాజేష్ డొంకేష్ పాల్గొన్నారు.

గగన్‌పహాడ్ అప్పాచెరువులో కూల్చివేతలు

- భారీ బందోబస్తు మధ్య 'హైడ్రా' చర్యలు
- ఈదులకుంట, అమీన్‌పూర్‌లో కమిషనర్ రంగనాథ్ పర్యటన
- సైబరాబాద్ పరిధిలో ఆరుగురు అధికారులపై కేసు



అక్రమ నిర్మాణాలను పరిశీలిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

అక్రమ నిర్మాణాల విషయంలో హైడ్రా దూకుడు పెంచింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో శనివారం మరోసారి కూల్చివేతలు జరగ్గా.. మియాపూర్, సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో చెరువులు, కుంటల ఆక్రమణలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. చెరువుల స్థలాల ఆక్రమణల వెనుక ఎంతటి వారున్నా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కమిషన్ సిఫారసుల మేరకు సైబరాబాద్ పరిధిలో ఆరుగురు అధికారులపై కేసు నమోదైంది.

రాజేంద్రనగర్ గగన్‌పహాడ్ అప్పాచెరువు ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్‌లో అక్రమ కట్టడాల కూల్చివేతకు ఉదయం 6 గంటలకే అధికారులు వచ్చారు. భారీ నిర్మాణాలను కూల్చేశారు. 32 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న అప్పాచెరువు బఫర్ జోన్‌లో సుమారు నాలుగు ఎకరాలకుపైగా 2021 నుంచి అనేక అక్రమ నిర్మాణాలు వెలిశాయి. కొందరు చెరువు స్థలాన్ని కబ్జా చేసి కంపెనీల కోసం భారీ షెడ్లను నిర్మించారు. ఇటీవల స్థానికుల నుంచి హైడ్రాకు ఫిర్యాదులు అందడంతో వెంటనే స్పందించిన అధికారులు అప్పాచెరువు ఆక్రమణలను గుర్తించారు. ఈ కూల్చివేత సమయంలో కొందరు కంపెనీ యజమానులు అడ్డుకోవడానికి ప్రయత్నిస్తే పోలీసులు వారిని అక్కడి నుంచి పంపించారు. కొంతమంది మాత్రం తమకు ముందే నోటీసు ఇచ్చి ఉంటే కంపెనీలో ఉన్న విలువైన యంత్రాలను తీసుకెళ్లేవారమని, తమకు నష్టం జరిగేది కాదని ఆందోళన వ్యక్తం చేశారు. చెరువు స్థలంలో నిర్మించిన అక్రమ నిర్మాణాలను కూల్చేయడం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. మూడేళ్ల కిందట వచ్చిన వర్షాలకు అప్పాచెరువు కట్ట తెగడంతో ఆరుగురు చనిపోయారని స్థానికులు గుర్తు చేశారు. రెండు, మూడురోజుల్లో మామిడికుంట చెరువు స్థలంలో నిర్మించిన నిర్మాణాలు కూల్చేస్తామని అధికారులు తెలిపారు. ఈ కూల్చివేతలను డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి పరిశీలించారు.

ఈదులకుంట చెరువు పరిశీలించిన హైడ్రా కమిషనర్

శేరిలింగంపల్లి మండలం ఖానామెట్ విలేజ్ పరిధిలోని ఈదులకుంట చెరువులను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పరిశీలించారు. కానామేట్ విలేజ్ సర్వే నెంబర్ 7లో ఆరెకరాల ఐదు గుంటల పరిధిలో ఈదులకుంట చెరువు ఉంది. అది శేరిలింగంపల్లి, కూకట్‌పల్లి మండలాల పరిధిలోకి వస్తుంది. గతంలో శేరిలింగంపల్లి పరిధిలోకి రాదని అధికారులు తెలిపారు. కానీ దీనిపై కొన్నేళ్లుగా సిపిఎం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు, ఆర్‌టిఐ ద్వారా సమాచార సేకరణ చేసి శేరిలింగంపల్లి పరిధిలోకి కూడా వస్తుందని నాయకులు చెప్పారు. హైడ్రా ఏర్పడిన కొద్ది కాలంలోనే వీటిపై సమగ్రమైన సమాచారం కమిషనర్‌కి అందింది. దానిపై స్పందించిన రంగనాథ్ శనివారం చెరువును పరిశీలించారు. రెవెన్యూ అధికారులు, ఆర్ఐ శ్రీనివాస్, సర్వేయర్ జగదీష్‌ను సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు శోభన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎంతటి వారైనా వదలం: రంగనాథ్

సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలోని చెరువులు, కుంటల ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్ల పరిధిలో అక్రమ నిర్మాణాలను హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. రికార్డులను పరిశీలించారు. అమీన్‌పూర్ మున్సిపాల్టీలోని పెద్దచెరువు, కుంటల ఎఫ్‌టిఎల్, బఫర్‌జోన్, నాలా కబ్జాలపై ఆరా తీశారు. నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా నిర్మించిన కట్టడాల వెనుక ఎంతటి వారు ఉన్నా.. వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నోటీసులు అందించిన వెంటనే కూల్చివేతలు ప్రారంభిస్తామన్నారు. చెరువులు, కుంటలు, నాళాల పరిరక్షణకు హైడ్రా కఠినంగా వ్యవహరిస్తుందని చెప్పారు. అక్రమ నిర్మాణాలు ఎలా జరిగాయో, అనుమతులు ఎలా వచ్చాయో అన్ని విషయాలనూ బయటపెట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హైడ్రా కమిషనర్ స్పష్టం చేశారు.

ఆరుగురిపై కేసు నమోదు

హైడ్రా అధికారుల ఆదేశాల మేరకు సైబరాబాద్ కమిషనర్ పరిధిలో ఆరుగురు అధికారులపై కేసు నమోదైంది. అక్రమ కట్టడాలను ప్రోత్సహించిన వారు.. వారికి సహకరించిన ప్రతి ఒక్కరినీ చట్ట పరిధిలో పూర్తిగా శిక్షించే విషయంపై పరిశీలిస్తామని హైడ్రా కమిషనర్ ఇదివరకే చెప్పారు. అందులో భాగంగానే చందానగర్, బాచుపల్లి తదితర ప్రాంతాల్లోని చెరువుల్లో అక్రమ నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన అధికారులపై చర్యలకు పూనుకుంది. చందానగర్ మాజీ డిప్యూటీ కమిషనర్ సుధన్స్, టౌన్ ప్లానింగ్ ఎసిపి రాజ్‌కుమార్, బాచుపల్లి తహశీల్దార్ పుల్ సింగ్‌తోపాటు మరో ముగ్గురిపై సైబరాబాద్ కమిషనర్ ఎకనామిక్స్ అఫెన్స్ వింగ్‌లో కేసు నమోదు చేశారు.

గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి

- గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

ప్రత్యేక కేంద్రీకరణ ద్వారా గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరముందని గిరిజన కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ అన్నారు. హైదరాబాద్‌లోని దామోదర సంజీవయ్య సంక్షేమ భవన్‌లో ట్రైకార్ రుణాలు, విధివిధానాలపై ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ అధ్యక్షతన ఎంపి బలరామ్ నేతృత్వంలో గిరిజన ఎమ్మెల్యేల సమక్షంలో శనివారం సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకర్ల సమావేశంలో బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో గిరిజన ప్రాంతాల అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఆ ప్రాంతాల అభివృద్ధికి కేటాయించిన నిధులను గిరిజనేతర అవసరాలకు దారి మళ్లించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐటిడిఎలు నిర్వీర్యమయ్యాయన్నారు. ట్రైకార్ రుణాలు అవసరానికి తగిన విధంగా క్షేత్ర స్థాయికి చేరాలని చెప్పారు. మిగిలి ఉన్న పోడు భూముల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. అందుకు తగిన విదివిధానాలను రూపొందిస్తామని చెప్పారు. స్వయం ఉపాధికి తగిన విధంగా లోన్లు ఇచ్చేందుకు కృషి జరుగుతున్నదని వివరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు మురళీనాయక్, తెల్లం వెంకట్రావ్, అనిల్‌జాదవ్, ఎడ్మ బొజ్జి,కోరం కనకయ్య,పాయం వెంకటేశ్వర్లు, రాందాస్, ట్రైకార్ జనరల్ మేనేజర్ కె శంకర్‌రావు, జీసీసీ జనరల్ మేనేజర్ వి.సీతారాం తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ నల్ల చట్టాల అమలుకు కుట్ర

- అందుకే బడ్జెట్ కేటాయింపుల్లో కోత
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్
- మంగల్‌పల్లిలో సంఘం రాష్ట్ర శిక్షణా తరగతులు ప్రారంభం
- నేడు హాజరుకానున్న జాతీయ ప్రధాన కార్యదర్శి విజు కృష్ణన్

ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను రైతు ఉద్యమాలతో వెనక్కి తీసుకున్నప్పటికీ.. వాటిని అమలు చేసే కుట్రలో భాగంగానే బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించిందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ అన్నారు. విద్యుత్ సవరణ బిల్లుపై రైతు సంఘాల ప్రతినిధులతో చర్చించకుండానే పార్లమెంట్‌లో పెట్టడాన్ని తప్పుపట్టారు. ఉపాధి గ్యారంటీ చట్టానికి నిధుల్లో కోత పెట్టారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ వ్యతిరేక విధానాలపై భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. మూడ్రోజులపాటు జరగనున్న తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర శిక్షణా తరగతులు రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మంగల్‌పల్లి గేటు సమీపంలో శనివారం ప్రారంభమయ్యాయి. సీనియర్ నాయకులు పి.జంగారెడ్డి జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్ ప్రారంభోపన్యాసం చేస్తూ.. రాష్ట్రంలో రుణమాఫీ పూర్తిగా కాలేదన్నారు. రుణమాఫీ చేసేందుకు రూ.42 వేల కోట్లు అవసరమని ప్రభుత్వమే ప్రకటించి.. తీరా రూ.1793 కోట్లు మాత్రమే రుణమాఫీ చేసిందన్నారు. రైతులు బ్యాంకులు, వ్యవసాయ అధికారుల చుట్టూ తిరుగుతున్నా సమాధానం లభించని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. రూ.2 లక్షల రుణమాఫీ అందరికీ వెంటనే చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు వానాకాలం సీజన్ ముగింపునకు వస్తున్నా రైతు భరోసా డబ్బులు నేటికీ రైతుల ఖాతాల్లో వేయలేదన్నారు. వానాకాలం, యాసంగి కలిపి ఎకరానికి రూ.15వేలు చెల్లించాలని కోరారు. ధరణి స్థానంలో భూమాత యాప్‌ను తీసుకొచ్చినా రైతాంగ సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. సమగ్ర భూ సర్వే పరిగణలోకి తీసుకోవడం లేదన్నారు. ఈ సమస్యలపై ఈ శిక్షణా తరగతుల్లో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ముందుగా ప్రతినిధులను జిల్లా కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి వేదిక మీదకు ఆహ్వానించారు. జాతీయ, అంతర్జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై జాతీయ ఉపాధ్యక్షులు జి.నాగయ్య ప్రస్తావించారు. ప్రొఫెసర్ హరిబండి ప్రసాదరావు, సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్ తమ సందేశాన్ని అందజేశారు. ఆదివారం రైతు సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి విజు కృష్ణన్ హాజరు కానున్నారు.



నిరుపేదలకు 'శ్రేయ' ఫౌండేషన్ సాయం

హైదరాబాద్ : సంపాదనలో ఎంతో కొంత నిరుపేదలకు ఇవ్వడంలో సంతృప్తి ఉంటుందని.. ఆ సంతృప్తిని ఎంత పెట్టినా కొనలేమని శ్రేయ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్, శ్రేయ ఫౌండేషన్ ప్రెసిడెంట్ హేమంత్ కుమార్ రాయ్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే శ్రేయ ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా తమ ఖాతాదారులు, ఆర్థికంగా వెనుకబడిన ఉద్యోగులకు మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చినట్లు వారు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పేదల ఇళ్ల నిర్మాణానికి శ్రేయ ఆషియానా, పేద విద్యార్థులకు చైల్డ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్, ఆడ పిల్లల మ్యారేజ్ ఇనిషియేటివ్ ప్రోగ్రాం ద్వారా సాయం అందిస్తున్నామన్నారు. 27వేల మందికి మద్దతును ఇస్తున్నట్లు పేర్కొన్నారు.